# ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్

## తెలంగాణ ప్రభుత్వం

## సర్క్యులర్

### సర్క్యులర్ నెం.AHCT/P&C డిపార్ట్మెంట్.,/2017, తేదీ 24/08/2017

**విషయం** : AHCT - P&C డిపార్ట్మెంట్., - BPL రోగులకు ఆరోగ్యశ్రీ పథకం క్రింద అందించవలసిన ఉచిత సేవల గురించి ఆసుపత్రులకు సూచనలు.

**ప్రస్తావన** :తేదీ:23.07.2017,ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రచురించబడిన వార్త "అందినకాడికి దోచెయ్ "కి సంబంధించి.

ప్రైవేట్ ఆసుపత్రులు హృద్రోగ రోగి కి తప్పుడు మార్గదర్శకాలు ఇవ్వడం మరియు డబ్బులు సేకరించడం పై తేదీ 23.07.2017 నాడు ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రచురించిన ప్రతికూల వార్త హృద్రోగ రోగులకు అరోగ్యశ్రీ కింద స్టెంట్ వినియోగించడం.

పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని Gaztte ఆదేశాల ప్రకారం ఆరోగ్యశ్రీ ట్రస్ట్ PTCA తో కూడిన బేర్ మెటల్ మరియు డ్రగ్ ఎల్యూటింగ్ స్టెంట్స్ ధరలను NPPA నుండి స్వీకరించడమైనది. ఆరోగ్యశ్రీ పోర్టల్లో మార్గదర్శకాలు ఉంచబడ్డాయి. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స అందిస్తున్న BPL లబ్ధిదారుల సేవలకు సంబంధించి నెట్వర్క్ ఆసుపత్రులు క్రింది విషయాలని గుర్తించాలి.

1. BPL లబ్ధిదారు మొట్ట మొదటగా నెట్వర్క్ ఆసుపత్రి ప్రవేశములో ఉండే రిసెప్షన్ ప్రక్కన ఉన్న నెట్వర్క్ ఆరోగ్యమిత్రని సంప్రదించాలి.

2. ఎప్పుడైనా ఎవరైనా BPL లబ్ధిదారు ఛాతి నొప్పితో నెట్వర్క్ ఆసుపత్రికి తెల్ల రేషన్ కార్డు తో వచ్చిన యెడల అట్టి ఆసుపత్రి ఆరోగ్యశ్రీ క్రింద కార్డియాలజీ/కార్డియోథొరాసిక్ ఎంపానెల్మెంట్ అయి ఉంటె ఆ రోగి అడ్మిషన్కు ముందుగానే రోగనిర్ధారణ కోసం మెడికో ద్వారా ప్రాథమికంగా పరీక్షించ బడతాడు ఆ తర్వాత సంబంధిత స్పెషలిస్ట్ డాక్టర్ ని సంప్రదించాలి బీపీల్ లబ్దిదారులకు OPకన్సల్టేషన్ ధరలు, మందుల ధరలు మరియు పరీక్షల ధరలను IP ప్యాకేజీ లోనే కలిపి ఉంటాయి, ఒకవేళ అతడు/ఆమె అడ్మిషన్ అవసరము లేని యెడల OP రోగి గానే డిశ్చార్జ్ చేయబడుదురు.

3. భారత ప్రభుత్వ Gazette ఆదేశాల ప్రకారం ఆరోగ్యశ్రీ ట్రస్ట్ PTCA తో కూడిన బేర్ మెటల్ మరియు డ్రగ్ ఎల్యూటింగ్ స్టెంట్స్ ధరలను NPPA నుండి స్వీకరించడమైనది NPPA ద్వారా స్వీకరించిన తర్వాత కొత్త ప్యాకేజిధరల విభజనలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి.

| CODE | Procedure | Hospital stay | Common surgery amount (including stent price | Buffer Amount | Stent cost as per NPPA with Vat and Tax | Total |
|---|---|---|---|---|---|---|
| M5.7.1 | PTCA with BARE METAL stent | Rs.8643.5/- | Rs.29075.58/- | 0 | Rs.7623/- | Rs.37719/- |
| M5.7.3 | PTCA with DRUG ELUTING stent | Rs.8643.5/- | Rs.53533.39/- | 0 | Rs.31080/- | Rs.61177/- |

4. ఒకవేళా రోగి రోగనిర్ధారణ పరీక్షల కోసం ఒక నెట్వర్క్ ఆసుపత్రినందు డబ్బులు చెల్లించి మరియొక నెట్వర్క్ ఆసుపత్రికి వెలినచో ఆ రెండవ నెట్వర్క్ ఆసుపత్రి ఆ రోగియొక్క మొదటి ఆసుపత్రిలో చేయించుకున్న రోగనిర్ధారణ పరీక్షలను ఉపయోగించి చికిత్స చేసిన యెడల అట్టి డబ్బులను రోగి డిశ్చార్జ్ అయ్యే సమయమునందు ఇవ్వవలెను.

5. ఒకవేళ రోగి అవుట్ పేషెంట్ రోగనిర్ధారణ పరీక్షల కోసం డబ్బులు వెచ్చించి ఇంపేషెంట్గ ప్రవేశం పొందని యెడల అట్టి నెట్వర్క్ ఆసుపత్రి ఆ రోగి కి తిరిగి డబ్బులు చెల్లించవలయును.

6. బీపీల్ లబ్ధిదారునికి ఆసుపత్రి తిరిగి డబ్బులు చెల్లించని యెడల బాధిత రోగి ఆరోగ్యమిత్ర, టీంలీడర్ ,D.M/D.C/ G.M FOSS/ట్రస్ట్ ద్వారా తాను చెల్లించిన బిల్లుల ఆధారాలతో అట్టి ఆసుపత్రి యాజమాన్యం పై లిఖితపూర్వకంగా పిర్యాదు చేయవచ్చు.

7. ఒకవేళ రోగి వెచ్చించిన డబ్బులను ఆసుపత్రి యాజమాన్యం తిరిగి చెల్లించని యెడల ఆన్లైన్ పనినిర్వహణ నందు ఫ్రాడ్ టాబ్ ఉండును ఇచట నుండి నెట్వర్క్ ఆరోగ్యమిత్ర , టీంలీడర్ ,డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ,డిస్ట్రిక్ట్ మేనేజర్ మొదలగువారు పిర్యాదుపత్రం మరియు బిల్లులను ఆపరేషన్స్ డిపార్ట్మెంట్స్ కి అప్లోడ్ చేసెదరు ఆసుపత్రి యాజమాన్యం అట్టి రోగి యొక్క డబ్బులు తిరిగి చెల్లించి దానికి సంభించిన ఫోటోను మరియు రసీదు ఆన్లైన్లో అప్లోడ్ చేసేంతవరకు సంబంధిత ఆసుపత్రి యొక్క క్లెయిమ్ ప్రక్రియను నిలిపివేయుదురు.

8. ఒకవేళ ఆసుపత్రి వారు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్,G.M FOSS సూచనలు అతిక్రమించినచో సంబంధిత నెట్వర్క్ ఆసుపత్రి పై చర్యలకు అట్టి విషయమును వారు ఎంపానెల్మెంట్ మరియు డిస్ప్లినరీ కమిటీ కు పంపెదరు.

9. ఎంపానెల్మెంట్ మరియు డిస్ప్లినరీ కమిటీ సంబంధిత విషయం గూర్చి చర్చించి 15 రోజుల సమయములో రోగి యొక్క డబ్బులు తిరిగి చెల్లించుటకు మరియు సరియైన అధారాలు సమర్పించవలసిందిగా నెట్వర్క్ ఆసుపత్రి కి ఒక నోటీసును పంపెదరు, ఆసుపత్రి వారి వివరణ సరిగా లేని యెడల అట్టి ఆసుపత్రి సంబంధిత రోగి చెల్లించిన డబ్బులకు 10 రేట్లు చెల్లించవలసి ఉంటుంది మరియు అట్టి నెట్వర్క్ ఆసుపత్రి చెల్లింపు ఆపివేయబడును.

10. రోగి యొక్క రిజిస్ట్రేషన్ సమయములో ఆరోగ్యశ్రీ ఫీల్డ్ ఉద్యోగులు వారికీ నెట్వర్క్ ఆసుపత్రుల డబ్బుల వసూళ్ల గురించి ముందస్తు సూచనలు సలహాలు ఇచ్చెదరు. తెల్ల రేషన్ కార్డుకు సంబంధించి వారికీ కౌన్సెలింగ్ చేసెదరు రోగనిర్ధారణ పరీక్షల కోసం తగిన సూచనలు ఇచ్చెదరు.

11. ఒకవేళ రోగి తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి కూడా చికిత్స కోసం డబ్బులు చెల్లించినచో ,అట్టి కేసు ను ఆరోగ్యశ్రీ పథకం క్రిందికి మార్చవలెను మరియు సంబంధిత రోగి యొక్క డబ్బులు తిరిగి చెల్లించవలెను మరియు ఆ రోగికి నగదురహిత ,ఉచిత చికిత్సను అందించవలెను.

12. నెట్వర్క్ ఆరోగ్యమిత్రలు ఆసుపతి వార్డుల సందర్శన కొరకు నియమించబడ్డారు వారు రోగులతో మమేకమై వారు ఆ ఆసుపత్రినందు అడ్మిషన్ సమయములోనైనా ,రోగనిర్ధారణ పరీక్షల సమయంలోనైనా ,మందులకు,చికిత్సకు సంబంధించి ఏమైనా డబ్బులు చెల్లించారా అని విచారించెదరు మరియు రోగులకు తగిన సూచనలు చేసెదరు, ఒకవేళ వారేమైనా డబ్బులు చెల్లించినచో సంబంధిత ఆసుపత్రి మెడికో కు తెలియజేసి రోగి డిశ్చార్జ్ సమయానికి ముందుగానే వారి డబ్బులు తిరిగి ఇప్పించెదరు .

13. ఏదైనా నెట్వర్క్ ఆసుపత్రి పైన డబ్బులు వసూలు కి సంబంధించి పిర్యాదులు ఉన్నచో అట్టి నెట్వర్క్ ఆసుపత్రులను విజిలెన్సు ఆఫీసర్,డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, G.M FOSS ,చీఫ్ మెడికల్ ఆడిటర్,మొదలు వారు ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించెదరు.

14. ప్రతి రోగి కూడాను నెట్వర్క్ ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యాక వారి ఆరోగ్య పరిస్థితి కి సంబందించిన వివరాలకై 104 సేవాకేంద్రం నుండి ఒక ఫోన్ కాల్ ను పొందెదరు .ఆరోగ్యశ్రీ పథకం క్రింద లభించిన సేవల గురించి టెలిఫోన్ ద్వారా మీకు సంక్షిప్త సందేశాన్ని పంపెదరు రోగులు తమ పిర్యాదులు తెలపడానికి వివిధ రకాల మార్గాలను అనుసరించవచ్చు అవి టెలిఫోన్ ద్వారా, E-మెయిల్ ద్వారా,ఫీల్డ్ స్టాఫ్ (D.C/D.M/టీం లీడర్ / నెట్వర్క్ ఆరోగ్యమిత్ర) లేదా రోగి నేరుగా ట్రస్ట్ ఆఫీస్ కి వచ్చి పిర్యాదు చేయవచ్చు.

అందుచేత, ఆరోగ్యశ్రీ పథకం వర్తించే అన్నినెట్వర్క్ ఆసుపత్రులకు తెలియజేయునది ఏమనగా పైన పేర్కొనబడిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించవలిసిందిగా మరియు ఈ సర్క్యూలర్ ని ఆరోగ్యశ్రీ కౌంటర్ నందు మరియు ఆసుపత్రి వార్డుల నందు అంటించవలసిందిగా సూచించడమైనది.

23/8

Chief Executive Officer

To,

1. The MDs/CEOs/Medical Superintendents of all the Network Hospitals.
2. The GM (FOSS), AHCT with a request to communicate to all District Coordinators of state of Telangana and submit the compliance report.
3. The GM (PMU), AHCT with a request to place the circular in the AHCT portal.

Copy to:

1. All the HoDs, AHCT for favour of information.
2. The PS to CEO, AHCT for favour of information.